
సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు



# చైతన్యరథం


e-paper



సంకలనం : తెలుగుదేశం పార్టీ | 13 నవంబరు 2022 ఆదివారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 263


# వైకాపాలో శకుని..


# ఉత్తరాంధ్రకు శని!



## నిన్ను కట్టిడి చేయడానికి డిల్లీ బాబాయిలు వస్తున్నారు రెడీగా ఉండు ఎ2!

*(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)*

చిన్నతనంలో తనను, తన కుటుంబాన్ని చిత్రహింసలు పాల్జేసినందుకు కురువంశంపై పగబట్టి దుర్యోధనుడి పక్కన జేరి తప్పుడు సలహాలు ఇచ్చి ఆ వంశాన్నే నాశనం చేశాడు మహా భారతంలో శకుని. సరిగా లెక్కలు రాయడం చేతగాక తప్పుడు లెక్కలురాసి కటకటాల పాల్జేశావంటూ ఎప్పుడో చంచల్ గూడా జైలులో జగన్‌రెడ్డి కొట్టిన దెబ్బలను మనసులో పెట్టుకొని ఆయనను, ఆయన కొట్టేసిన వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీనే సర్వనాశనం చేయాలని నిర్ణయించుకున్నాడు ఎ2 విజయసాయిరెడ్డి. నిన్న పోర్టు గెస్ట్‌హౌస్‌లో ముఖ్యమంత్రి సమక్షంలో ఉత్తరాంధ్ర సీనియర్లు తనపై చేసిన ఫిర్యాదు విషయం బయటపెట్టినందుకు చైతన్యరథంపై ఆయన విషం చిమ్ముతున్నాడు. ముఖ్యమంత్రి జగన్‌గానీ లేదా కనీసం ఆ సమావేశంలో పాల్గొన్న సీనియర్ మంత్రులైనా స్పందించి మేం రాసింది తప్పని చెప్పలేదు. దొంగ తనకు తానే కోర్టులో నిర్దోషినని చెప్పుకుంటే ఏ న్యాయస్థానమైన నమ్ముతుందా? చైతన్యరథం కథనాన్ని తప్పుబడుతూ విజయసాయిరెడ్డి శనివారం ట్విట్టర్‌లో స్పందించిన తీరు కూడా కోర్టులో దొంగలవాదన మాదిరిగానే ఉంది. తనపై కట్టుకథలు అల్లి కట్టడి చేయాలనుకోవడం మూర్ఖత్వమంటూ విజయ సాయి స్పందించిన తీరు చూస్తే గుమ్మడికాయల దొంగ సామెత గుర్తుకువస్తోంది. విశాఖలో జరిగిన భూకుంభకోణాల గురించి అక్కడి సీనియర్లు ముఖ్యమంత్రి ఎదుట గోడు వెళ్లబోసుకున్న విషయంపై చైతన్యరథం కథనాన్ని ప్రచురిస్తే తానేదో యజ్ఞం చేస్తున్నట్లుగా తనను కట్టడి చేయ లేరని ఎ2 చెప్పడాన్ని బట్టే దొంగెవరో తెలిసిపోవడం లేదా? ఇక కట్టడి చేసే మాటకొస్తే ఇప్పటికే లిక్కర్ స్కామ్‌తో డిల్లీ దాకా పాకిన నీ పాపాలచిట్టాను విప్పడానికి త్వరలో సిబిఐ, ఈడి అధికారులు రాబోతున్నారు. నీలాంటి అవినీతిఅనకొండలను ఎలా కట్టడిచేయాలో డిల్లీ బాబాయిలకు బాగా తెలుసు విజయ సాయి. నిజం నిప్పులాంటిది. అడ్డంగా దొరికి పోయిన నీలాంటి దొంగలు గట్టిగా అరుస్తూ బొంకినంత మాత్రాన నిజం అబద్దమైపోదు. దర్యాప్తు సంస్థలపైనే ఎదు రుకేసులు పెట్టించిన నీలాంటి అతితెలివి దొంగలను ఏవిధంగా కట్టడిచేయాలో సిబిఐ, ఈడి అధికారులకు బాగా తెలుసు సాయిరెడ్డీ?! ఏ2 చేసే దోపిడీ క్రతువు వల్ల కేవలం ఏ1 ఒక్కడే మునిగితే ఏ సమస్యలేదు. ఆయన అవినీతి దాహంతో చేస్తున్న భూ దోపిడీ యావత్ ఉత్తరాంధ్రకే శాపంగా మారడమే ట్రాజడీ! అందుకే వరుస కథనాలతో ప్రజలను చైతన్యవంతులనిచేసే గురుతర బాధ్యతను చేపట్టింది చైతన్యరథం. ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు కనుక ఐదు కోట్ల ఆంధ్రులకు మాత్రమే మేం జవాబుదారులం తప్ప అధికారాన్ని అడ్డుపెట్టుకొని రాష్ట్రాన్ని అడ్డంగా దోచుకు తింటున్న గజదొంగలకు బెదరబోమని స్పష్టం చేస్తున్నాం.



## కూలగొట్టడం, తగలబెట్టడం వైసీపీ క్షుద్ర రాజకీయానికి నిదర్శనం

పుంగనూరు, గుంతకల్లు ఘటనలపై చంద్రబాబునాయుడు ఆగ్రహం

6

## కేసుల మాఫీ కోసమే జగన్‌రెడ్డి బలప్రదర్శన



4

# మహాపురుషుడి మైలురాళ్లు



## సేవా దృక్పథం

చదువుకునే రోజుల్లోనే
వీధి నాటకాల ద్వారా
పేదలకు, కరువు ప్రాంతాల
సహాయానికి విరాళాలు
సేకరించిన
అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి జనార్ధన్


## మన చంద్రన్న


అభివృద్ధి, సంక్షేమ విజనరీ

## కుప్పంలో ద్రవిడ యూనివర్సిటీ

ద్రవిడ భాషల ప్రోత్సాహం కోసం
1000 ఎకరాల్లో 1997లో
నెలకొల్పారు మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్





"పేదలకు పట్టెడన్నం
పెట్టగలిగిన నాడే దేశానికి
నిజమైన స్వాతంత్ర్యం"
#100YearsOfNTR #NTRLivesOn




ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీలు
ఏమయ్యాయి పులివెందుల పులకేశి ?
128
98.4% హామీల అమలు అంటే ఇదేనా?
FAIL
ప్రభుత్వ ఉద్యోగులు
ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. ని ప్రభుత్వంలో విలీనం చేస్తాం.
నేడు
విలీనం పేరుతో డ్రామా - ప్రభుత్వ ఉద్యోగుల్లా ఆర్‌టిసి ఉద్యోగులకు పీఆర్‌సీ లేదు, రాయితీలు లేవు.
ఉద్యోగులను నిట్టనిలువునా వంచించిన జగన్‌రెడ్డి

# కేసుల రాజీ కోసమని పిలచి చితకబాదుతారా?



- భూకబ్జాలు, బెదిరింపులు, దందారాయుళ్ల కొట్టేదమ్ముందా?
- పార్టీ మారకుంటే ఎన్ కౌంటర్ చేస్తామని బెదిరిస్తారా?
- ఇలాంటివి బెదిరింపులకు వెనక్కు తగ్గే ప్రసక్తే లేదు
- ధర్మవరం సీఐ రాజా చర్యలకు నిరసనగా టీడీపీ ఆందోళన
- సిఐని సస్పెండ్ చేసేదాకా పోరాటం కొనసాగిస్తామని శ్రీరామ్ హెచ్చరిక

ధర్మవరం(చైతన్యరథం), నవంబర్ 12: చట్ట వ్యతిరేకంగా టీడీపీ కార్యకర్తలను చితకబాదిన ధర్మవరం సీఐ రాజాను వెంటనే సస్పెండ్ చేయాలని ధర్మవరం నియోజకవర్గం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్, పార్లమెంట్ ఇన్ ఛార్జి పార్ధసారధి డిమాండ్ చేశారు. రెండు రోజుల క్రితం ధర్మవరం పట్టణంలోని కొత్తపేటకు చెందిన టీడీపీ కార్యకర్తలను లోక్ అదాలత్‌లో కేసుల రాజీ పేరుతో సీఐ రాజాస్టేషన్‌కు పిలిపించి చితకబాదిన సంఘటన తెలిసిందే. ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న టీడీపీ పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టింది. పరిటాల శ్రీరామ్, పార్ధసారధి ఆధ్వర్యంలో ధర్మవరంలోని గాంధీ సర్కిల్ నుంచి డీఎస్పీ కార్యాలయం వరకు భారీ నిరసన ప్రదర్శన చేపట్టారు. వందలాది మంది టీడీపీ నాయకులు, బాధితులతో కలసి ర్యాలీలో పాల్గొన్నారు. అంబేద్కర్, గాంధీజీ విగ్రహాలకు వినతి పత్రం అందజేసిన తరువాత డీఎస్పీ కార్యాలయం వద్ద బైఠాయించి ఆందోళనకు దిగారు. అనంతరం సీఐ రాజా వ్యవహరించిన తీరు మీద డీఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఆయనపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ అంశం మీద విచారణ చేపట్టి తగుచర్యలు తీసుకుంటామని డిఎస్పీ తెలిపారు.



### ఖాకీ చొక్కా వదిలేసి రా: శ్రీరామ్ సవాల్

వైసీపీ నాయకులు చెప్పినట్టుగా నడుచుకుంటూ టీడీపీ నాయకులపై కక్ష సాధింపులకు పాల్పడుతున్న సీఐ రాజా ఖాకీ దుస్తులు వదిలేసి వైసీపీ కండువా వేసుకొని, వైసీపీ జెండాలతో వస్తే ఎవరేమిటో తేల్చుకుందామని పరిటాల శ్రీరామ్ సవాల్ విసిరారు. తమ వారు ఏదైనా తప్పు చేస్తే చట్టపరంగా వ్యవహరించండి.. కానీ చిన్న చిన్న అంశాలకు చేతులు విరిగేలా కొట్టే హక్కు ఎవరిచ్చారని నిలదీశారు. పాత అంశాలను మనసులో పెట్టుకుని ఇష్టమొచ్చినట్టు వ్యవహరిస్తే ఇక్కడ ఎవరూ వెనక్కు తగ్గరన్నారు. సీఐ అంత నిజాయితీగా వ్యవహరిస్తే.. మున్సిపల్ సిబ్బంది ఒక భవ నానికి నోటీసు ఇచ్చారన్న కారణంతో ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడు జేసీబీ రమణ బహిరంగంగా దాడి చేస్తే ఏం చేశారని ప్రశ్నించారు. అలాగే బోరు బావులు పూడ్చి రాజకీయ కక్షలు రేపుతుంటే పోలీసులు ఏం చేశారని ప్రశ్నించారు. ఏవైనా కేసులు ఉంటే ఇరు పక్షాలను రాజీ చేసి చెప్పే పద్దతి వేరుగా ఉంటుందని.. ఇలా వైసీపీ నాయకులు చెప్పినట్టు చితకబాదుతుంటే మా పద్ధతుల్లో మేము కూడా ముందుకెళ్తామని హెచ్చరించారు. భూకబ్జాలు, దందాలు చేసే వారిపై చర్యలు తీసుకోవాలి కానీ.. చిన్న చిన్న పనులు చేసుకొని బతికే వారి మీద మీ ప్రతాపం చూపించవద్దని హితవు పలికారు. చట్టం, న్యాయం మీద గౌరవం ఉందని సీఐ రాజాపై చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నట్టు శ్రీరామ్ చెప్పారు.

### పార్టీలు మారకుంటే ఎన్ కౌంటర్ చేస్తారా: పార్ధసారధి ప్రశ్న

తెలుగుదేశం పార్టీ నాయకులు పార్టీలు మారకపోతే ఎన్‌కౌంటర్ చేస్తారా.. కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తారా అంటూ సీఐ రాజాపై హిందూపురం పార్లమెంట్ అధ్యక్షుడు పార్ధసారధి ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇది ప్రజాస్వామ్య వ్యవస్థ అని.. పోలీసులు పార్టీ నేతలకు ఆదేశాలు ఎలా జారీ చేస్తారని ప్రశ్నించారు. మీ విధులు లాఅండ్‌ఆర్డర్ కాపడటమేనని పార్టీలు చెప్పినట్టు చేయడం కాదని హితవు పలికారు. మా వాళ్లు తప్పు చేసి ఉంటే చట్టపరంగా చర్యలు తీసుకోవాలి కానీ.. పార్టీలు చెప్పినట్టు చితక బాదుతామంటే చూస్తూ ఊరుకోమ న్నారు. అధికార పక్షాన్ని ప్రతిపక్షానికి ప్రశ్నించే హక్కు ఉంటుందని.. అలాంటివి చేయవద్దని చెప్పాడానికి మీరెవరని ప్రశ్నించారు. మీరు ఇలాంటి దాడులు చేసి బెదిరించాలని చూస్తే ఇక్కడ ఎవరూ వెనక్కు తగ్గేవారు లేరని పార్ధసారధి స్పష్టం చేశారు.

# కేసుల మాఫీ కోసమే జగన్ రెడ్డి బలప్రదర్శన

- రూ.100 కోట్ల ప్రజాధనం వృధా తప్ప ఒరిగిందేమీ లేదు
- మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి ధ్వజం

విశాఖపట్నం (చైతన్యరథం), నవంబర్ 12: ప్రధాని మోడీ విశాఖ పర్యటన సందర్భంగా తమపై ఉన్న కేసుల మాఫీ కోసమే 100 కోట్లరూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి ముఖ్యమంత్రి జగన్ రెడ్డి బల ప్రదర్శన చేశారని మాజీమంత్రి బండారు సత్యనారాయణమూర్తి ధ్వజమెత్తారు. విశాఖపట్నంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... విశాఖ ఉక్కు, రైల్వే జోన్, ప్రత్యేక హొదా వంటి అంశాలపై ముఖ్యమంత్రి ఏమీ మాట్లాడక పోవడం బాధకరంగా ఉందని అన్నారు. రాష్ట్ర పరిస్థితులను మోదీకి చెప్పినందుకు జనసేన అధినేతను అభినందిస్తున్నామని తెలిపారు. విశాఖపట్నం పార్లమెంటు టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం శాంతియుతంగా నిరసన చేస్తున్న ప్లాంట్ కార్మికులను అరెస్ట్ చేయడాన్నిబట్టే సిఎంకు దీనిపై ఉన్న శ్రద్ధ ఏపాటిదో అర్ధమవుతోందన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా ప్రధాని సభలో ముఖ్యమంత్రి ఏదైనా మాట్లాతారని ఆశించాం...కానీ సిఎం ప్రసంగం చూశాక ఆయనపై భ్రమలు తొలగిపోయాయన్నారు. మోడీ చేతల మీదుగా ప్రారంభించినవన్నీ టిడిపి హయాంలో మొదలు పెట్టినవే, అందులో కొత్తవేమీ లేవని తెలిపారు. విలేకరుల సమావేశంలో విశాఖ దక్షిణ నియోజవర్గ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు గండి బాబ్జి, 88 వార్డుకార్పొరేటర్ మొల్లి ముత్యాలు, విశాఖ పార్లమెంటు ఉపాధ్యక్షులు గవర సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు,



# స్వర్ణకారులకు అండగా నిలుస్తాం!

## ప్రమాదబీమా పత్రాలు అందజేసిన లోకేష్

మంగళగిరి(చైతన్యరథం), నవంబర్ 12: మంగళగిరి నియోజకవర్గంలో స్వర్ణకారులకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు తాను సిద్ధంగా వున్నానని, వారికి అండగా నిలుస్తానని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. ఉండవల్లి నివాసంలో శనివారం లక్ష్మీనరసింహ గోల్డ్ స్మిత్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులకు ప్రమాదబీమా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ స్వర్ణకారులు ప్రమాదాల బారిన పడితే వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, ప్రమాద బీమాతో భరోసా కల్పించాలని నిర్ణయించుకున్నానని తెలిపారు. ఇప్పటివరకూ 150 మంది లక్ష్మీనరసింహ గోల్డ్ స్మిత్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులకు తన సొంత సొమ్ముతో ప్రమాదబీమా చేయించానని పేర్కొన్నారు. మరో 100 మందికి త్వరలోనే ప్రమాదబీమా అందజేయనున్నట్టు తెలిపారు. పనిప్రదేశంలో సరైన గాలి వెలుతురు లేక,



ఉక్కపోత, కాలుష్యం వల్ల స్వర్ణకారులు అనారోగ్యం బారిన పడుతున్నారని..వీరికి వైద్య సహాయం కూడా అందించనున్నామని అన్నారు. అనారోగ్యంతో చనిపోయిన స్వర్ణకారుల కుటుంబాల పిల్లల విద్యావసరాలకు త్వరలో ఆర్థిక చేయూతని అందిస్తామని అన్నారు. సొసైటీ సభ్యుల కోరిక మేరకు స్వర్ణకార పనిముట్లు అందజేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. సొసైటీ సభ్యులతోపాటు స్వర్ణకారులు ఎవరికీ ఏ సహాయం కావాలన్నా, ఏ సమస్య వచ్చినా అండగా వుంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి నరసింహ గోల్డ్ స్మిత్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు గుంటి నాగరాజు, కార్యదర్శి గాజుల శ్రీనివాసరావు, టీడిపి నాయకులు మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, తమ్మిశెట్టి జానకీదేవి, వింజమూరి ఆశాబాల, సంఘ కోశాధికారి పడవల మహేష్, సభ్యులు కందుల నాగార్జున, కారంపూడి చిరంజీవి, నారాయణం కోటేశ్వర రావు, నరేశ్, నవీన్, బద్దే శ్రీనివాసరావు, తిరువీదుల సతీశ్, ఆళ్ళ సాంబశివ రావు, దామర్ల మోహన్, మంద్రు బాల, సాంబశివ రావు తదితరులు పాల్గొన్నారు.

# బలహీనవర్గాలను తీర్చిదిద్దిన ఘనత తెలుగుదేశం పార్టీదే

### మంగళగిరి నియోజకవర్గంలో బాదుడే బాదుడు

మంగళగిరి(చైతన్యరథం), నవంబర్ 12: మంగళగిరి పట్టణ 10వ వార్డు, నాంచారమ్మ చెరువు, శ్రీ ఆంజనేయస్వామి గుడి దగ్గర నుండి బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ పట్టణ నాయకులు కలిసి ఇంటింటికి తిరుగుతూ జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత పెరిగిన నిత్యవసర సరుకులు వ్యత్యాసాన్ని వివరిస్తూ ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఒక్క ఛాన్స్ ఇవ్వండి అని హామీలు వర్షం కురిపించిన జగన్ మాటలు నమ్మి ఓట్లు వేసిన ప్రజలు, వైసీపీ ప్రభుత్వ బాదుడుతో పశ్చాతాపం చెందుతున్నారన్నారు. టిడిపి నేతలు వార్డులో పర్యటించి ప్రజలు సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం మూడేళ్ల పాలనలో భవన నిర్మాణ కార్మికులతో పాటు, ఇతర కార్మికులకు పనులులేక పని దినాలు కోల్పోయారని ఆందోళన వ్యక్తంచేశారు. అన్ని ధరలు పెంచి సామాన్య, మధ్య తరగతి ప్రజల నడ్డి విడిచారని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుంచి ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, టీడిపి ప్రభుత్వం అమలు చేసిన పథకాలన్నీ ,ఈ ప్రభుత్వం రద్దు చేసినదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు గోవాడ దుర్గారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు పడవల మహేష్, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు వాక మాధవరావు, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సుభాని, పట్టణ తెలుగు యువత కార్యనిర్వహణ కార్యదర్శి వంగర హనుమాన్ కుమార్, నియోజకవర్గ టిఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి గోసాల రాఘువ, కార్యనిర్వహణ కార్యదర్శి చింత వెంకటేశ్వరరావు, పట్టణ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు సింహాద్రి రామారావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు షేక్ హుస్సేన్ (కొత్తపేట) బాపనపల్లి పెదరత్తయ్య, చెరుకు పూర్ణ, 6వ వార్డ్ అధ్యక్ష కార్యదర్శులు గొట్టుముక్కల సుబ్బారావు, తాడిబోయిన వెంకటేశ్వరరావు, నీలం రమణ, తొమ్మిదవ వార్డ్ నాయకులు గంజి మల్లేశ్వరరావు, గంజి శివన్నారాయణ తదితర నాయకులు పాల్గొన్నారు.



# మైనార్టీలకు గుదిబండలా వైసీపీ ప్రభుత్వం

## టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి నసీర్ అహ్మద్

అమరావతి, నవంబరు 12(చైతన్యరథం): రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం మైనార్టీలకు గుదిబండలా తయారైందని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి నసీర్ అహ్మద్ అన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యధాతథంగా... ముస్లిం మైనార్టీ సంక్షేమ దినోత్సవం సందర్భంగా గుంటూరులో జగన్ మాట్లాడుతూ రాష్ట్రంలో పెద్దఎత్తున మైనార్టీల సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పడం ముస్లింలను మభ్య పెట్టడమే. ఎన్నికలకు ముందు మేనిఫెస్టోలో దుల్హన్ పథకానికి రూ.లక్ష ఇస్తామని చెప్పి ముస్లింలను మోసం చేశారు. మైనార్టీ నిరుద్యోగ యువతకు ఎక్కడైనా ఒక్క రూపాయి ఆర్థికసాయం చేసిన దాఖలాలు ఉన్నాయా? హజ్ యాత్రికులకు ఆర్థికసాయం చేస్తామని చెప్పి వెళ్లింది. వైసీపీ శాసనసభ్యులు వక్ఫ్ ఆస్తులను యథేచ్ఛగా దోచుకుంటున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుంది. మైనార్టీలకు పెద్దపీట వేస్తున్నామంటూనే వారి నెత్తిన శఠగోపం పెడుతున్నారు. మైనార్టీలను ఒక ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటున్నారు తప్ప వారికి చేసిందేమీ శూన్యం. నంద్యాల లో వైసీపీ నాయకుల వేధింపుల వల్ల అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్య చేసుకుంది. వారి మృతికి కారకులైన వారిపై ఇంత వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఇస్లామిక్ బ్యాంకును ఏర్పాటు చేస్తామని హామీనిచ్చి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ఊసే లేదు. మైనార్టీలను చిన్నచూపు చూస్తున్నారు. గత సంవత్సరం కూడా విజయవాడలో మైనారిటీ సంక్షేమ దినాన్ని పెట్టి ముస్లిం మైనార్టీలకు అనేక హామీలు ఇచ్చి వాటిని ఇంతవరకు నెరవేర్చలేదు. గత టీడీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను తుంగలో తొక్కారు. తన తండ్రి ఒక అడుగు ముందుకేస్తే, తాను రెండు అడుగులు ముందుకేస్తానని గొప్పలు చెప్పుకుంటున్నారు. చంద్రబాబు హయాంలో పేద ముస్లిం అమ్మాయిల పెళ్లికి 50వేల రూపాయలు ఇస్తూవచ్చారు. జగన్మోహన్‌రెడ్డి తన ఎన్నికల ప్రచారంలో లక్ష రూపాయలు ఇస్తానని చెప్పారు. ఈ మూడున్నర సంవత్సరాలలో ఎంతమందికి ఇచ్చారో చెప్పాలి. టీడీపీ ప్రభుత్వంలో 10లక్షల కుటుంబాలకు రంజాన్ తోఫా అందిస్తే, వైసీపీ సర్కార్ దానిని రద్దు చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ముస్లింలపై దాడులు, అఘాయిత్యాలు, అత్యాచారాలు పెరిగిపోయాయి. ప్రపంచంలోని ముస్లింలతో రాష్ట్ర ముస్లింలు పోటీ పడాలని చెప్పే ఈ ముఖ్యమంత్రి రాష్ట్ర ముస్లింలకు ఏం చేశారో చెప్పాలి. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన విదేశీ విద్యను రద్దు చేశారు. ఉప ముఖ్యమంత్రిగా అంజాద్ బాషను నియమించామని గొప్పలు చెబుతున్నారు, ఆయనకు అధికారాలు ఇవ్వలేదు.




### జగన్ మైనార్టీ ద్రోహి

జగన్ మైనార్టీల పక్షపాతి కాదు. మైనార్టీ ద్రోహిగా చరిత్రలో నిలిచిపోతారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లను పెట్టి ప్రభుత్వం మైనార్టీ యువతను ఆదుకుంది. రాష్ట్రం విడిపోయినప్పుడు చంద్రబాబు హజ్ ఎంబర్కేషన్‌ను గన్నవరంలో ప్రారంభించాలని ఆలోచన చేశారు. నేడు జగన్ ఈ విషయంలో ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదు. అన్ని రంగాల్లో కూడా ఈ ప్రభుత్వం మైనార్టీలను చిన్న చూపు చూస్తోంది. మైనార్టీ సంక్షేమ దినం పేరుతో ప్రభుత్వం కోట్లాది రూపాయలు దుర్వినియోగం చేసిందని నసీర్ అహ్మద్ మండిపడ్డారు.

### కూలగొట్టడం, తగలబెట్టడం వైసీపీ క్షుద్ర రాజకీయానికి నిదర్శనం

#### పుంగనూరు, గుంతకల్లు ఘటనలపై చంద్రబాబునాయుడు ఆగ్రహం



అమరావతి (చైతన్యరథం), నవంబర్ 12: పుంగనూరు, గుంతకల్లులో జరిగిన రెండు ఘటనలు రాష్ట్రంలో వైసీపీ రాక్షస రాజకీయానికి నిదర్శనమని తెలుగుదేశంపార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. పుంగనూరులో టీడీపీ కార్యాలయం ఉన్న భవనాన్ని కూల్చివేయించడానికి స్వయంగా ఎస్పీ బలగాలతో వెళతారా? అసలు మీరు ఐపీఎస్‌కు అర్హులేనా అని మండిపడ్డారు. గుంతకల్లులో మహిళకు ఉచిత కుట్టు శిక్షణ ఇచ్చే కేంద్రాన్ని రాజకీయ కక్షతో తగలబెడతారా? ఇదేనా మీ రాజకీయం? తగలబెట్టడం, కూలగొట్టడం వంటి తమ సొంత దారుల క్షుద్ర రాజకీయం నుండి వైసీపీ ఇంక బయటకు రాదా అని చంద్రబాబు నాయుడు దుయ్యబట్టారు.

### గాయపడిన టీడీపీ కార్యకర్తలకు

# దేవినేని ఉమ పరామర్శ



విజయవాడ, నవంబరు 12 (చైతన్య రథం): ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం రెడ్డిగూడెం మండలం కూనగూడెం గ్రామంలో వైసీపీ గుండాల దాడిలో గాయపడిన తెలుగుదేశంపార్టీ కార్యకర్తలను టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు పరామర్శించారు. విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రి, ఆయుష్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పార్టీ కార్యకర్తలను శనివారం రాత్రి పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని దేవినేని ఉమ వైద్యులకు

# నాయకులంతా సమన్వయంతో పనిచేయండి

## తుని నియోజకవర్గ ఇన్‌చార్జి యనమల కృష్ణుడు



తుని(చైతన్యరథం), నవంబర్ 12: తుని తెలుగు దేశంపార్టీ కార్యాలయంలో 28,29,30వార్డుల టీడీపీ నాయకులతో తుని టీడీపీఇంచార్జ్ యనమల కృష్ణుడు సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వార్డులో కార్యకర్తలు అందరిని కలుపుకొని సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఆదేవి ధంగా ప్రతిరోజు వార్డుల్లో తిరుగుతూ ప్రజల సమ స్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు.వార్డుల్లో ప్రత్యర్థి పార్టీనుండి చేరికలపై దృష్టిపెట్టాలన్నారు.వైసిపి ప్రభుత్వం చేస్తున్న అక్రమా లు, అరాచకాలు, అన్యాయాలు, దోపిడీ లను ప్రజలకు వివరించి తెలుగుదేశంపార్టీ చేసిన అభి వృద్ధి, సంక్షేమాలు గురించి ప్రజలకు తెలియచేయాల న్నారు.అన్నివర్గాల ప్రజలు చంద్రబాబునాయుడు ము ఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని, అందరినీ కలుపుకొని ముందుకుపోవాలని కృష్ణుడు పేర్కొన్నారు.

# మాటమంతి నిర్వహణపై అనంతపురంలో తెలుగుమహిళల సమావేశం



అనంతపురం (చైతన్యరథం), నవంబర్ 12: తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత, అనంతపురం మాజీ ఎమ్మె ల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఆదేశాలమేరకు అనంతపురంలో ని తెలుగుదేశం పార్టీ కార్యా లయంలో రాష్ట్ర, పార్లమెంట్, నియోజకవర్గ తెలుగు మహిళా ప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ సమా వేశంలో తెలుగు మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వప్న మాట్లాడుతూ తెలుగుమహిళ అధినాయకత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న మాటామంతి కార్యక్రమా న్ని ఈనెల 14వతేదీ నుండి ప్రారంభం కానుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడా నికి తెలుగు మహిళలంతా భాగస్వామ్యం వహించా లని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుమహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంఘ తేజస్విని, రాష్ట్ర కార్యదర్శి హసీనా, పార్లమెంట్ అంగన్వాడి అధ్యక్షురాలు కవిత, నగర అధ్యక్షురాలు విజయశ్రీ, పార్లమెంట్ అధికార ప్రతి నిధి వసుంధర, పార్లమెంట్ ప్రచార కార్యదర్శి కళ్యా దేవి, పార్లమెంట్ కార్యదర్శి షేకీనా, పార్లమెంట్ కార్యదర్శి మహేశ్వరి, నగర ప్రధాన కార్యదర్శి జానకి, సిటీ కమిటీ కార్యదర్శి గౌసియా, నగర ఉపాధ్యక్షు రాలు వెంకటలక్ష్మి, నగర ఉపాధ్యక్షురాలు శంకరమ్మ, నగర కార్యనిర్వాహక కార్యదర్శి ఉమాదేవి,నగర కార్య దర్శి శోభ, నగర కార్యదర్శి ఆయేషా, గౌరీ, తెలుగు మహిళలు సుజాత, కవిత తదితరులు పాల్గొన్నారు.

# పాలకొండలో బాదుడే బాదుడు

## హాజరైన ఇన్‌చార్జి నిమ్మక జయకృష్ణ

పాలకొండ (చైతన్యరథం), నవంబర్ 12: టీడీపి అధినేత చంద్రబాబునాయుడు ఆదేశాలమేరకు పాల కొండ నియోజకవర్గం భామిని మండలం గడసిర గ్రామ పంచాయతీ పెద్దమాను గూడా,మాల గూడ, బిల్లి గూడ, జాడి గూడ,బాలాడ పంచాయతీ కాలి మానుగూడ గ్రామాల్లో పాలకొండ ఇన్‌చార్జి నిమ్మక జయకృష్ణ ఆధ్వర్యంలో బాదుడే బాదుడు కార్యక్రమాన్ని నిర్వహించారు. నిత్యావసర సరుకుల నుండి విద్యుత్ బిల్లులు, పెట్రోల్, డీజిల్, ఆర్టీసీ చార్జీల వరకు అన్నింటిపైనా అధిక ధార్జీలు వసూలు చేస్తూ వైసి పి ప్రభుత్వం సామాన్యుడిని దోచు కుంటోందని జయకృష్ణ మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో పాల కొండ నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీ నిమ్మక జయ కృష్ణ, మండల అధ్యక్షుడు బోగాపురపు రవినాయుడు,మేడిబోయిన జగదీశ్వరరావు,మాజీ ఎం పీపీ భూపతి ఆనంద్‌రావు, జంపిలి కేశవరావు, మం డల యువత పలుకోతు మన్మధరావు, మాజీ సర్పంచ్ పాసిక్క వాగేశ్వరావు, అరిక ప్రతాప్‌రావు, కేదారరావు, అరిక రవి, పుర్నగిరి, ఎస్సి సెల్ అధ్యక్షుడు పొకిడి రామారావు, సవలాపురపు రాజు, పార్టీ నేతలు పాల్గొన్నారు.





# పాడేరులో బాదుడే బాదుడు

## హాజరైన మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి

పాడేరు (చైతన్యరథం), నవంబర్ 12: పాడేరు మండలం వడిమెల పంచాయతీ వడిమెల గ్రామంలో శనివారం పాడేరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్,మాజీఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో బాదు డే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర ఎస్టీసెల్ కార్యదర్శి గబ్బాడ సింహాచ లం, పాడేరు నియోజకవర్గ ఎస్టీసెల్ అధ్యక్షులు బుర్రా జగదీష్, సర్పంచ్ కిల్లో రమణమూర్తి, కిల్లో సావిత్రి, గంగాపూజారి, అప్పలనాయుడు, పసుపు సత్తిబాబు, కె.బాలారావు, కె.అప్పలనాయుడు, రేగం కొండ బాబు, పైపాల లక్ష్మణమూర్తి, గంగా పూజారి, రాం నాయుడు, పాంగి, రామనాయుడు, పాంగి కొండమ్మా, పాంగి నారాయణమ్మ,వనజ, వరహాలమ్మ, కిల్లో కనకలమ్మ, కె.అనిత, గంగాపూజారి దేవినాయుడు, గంగా పూజారి కుసుమకుమారి, తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్వతీపురం నియోజకవర్గంలో

# బాదుడే బాదుడు



పార్వతీపురం(చైతన్యరథం), నవంబర్ 12: పార్వతీపురం నియోజకవర్గం పార్వతీపురం మండ లం బాలగుడబ పంచాయతీలో శనివారం బాదుడే - బాదుడు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో పార్వతీపురం మాజీ శాసనసభ్యులు నియోజ కవర్గ ఇంఛార్జ్ బొబ్బిలి చిరంజీవులు, మాజీ శాసన మండలి సభ్యులు జగదీష్ పాల్గొన్నారు. పార్వతీపురం మండలం తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు బొగ్గ మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు గొట్టాపు వెంకటనాయుడు, బాలగుడబ మాజీ సర్పంచ్, పార్వతీపురం మండలం తెలుగుదేశంపార్టీ ప్రధాన కార్యదర్శి బోను దేవి చంద్ర మౌళి, ప్రదీప్, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






# వాడవాడలా పసుపు జెండా రెపరెపలాడాలి!

- ప్రజాసమస్యలపై పోరు ఉధృతం చేయాలి
- ప్రతి పార్లమెంటుకు 35వేల సభ్యత్వ నమోదు లక్ష్యం
- తెలంగాణా తెలుగుదేశం నూతన అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్

హైదరాబాద్(చైతన్యరథం), నవంబర్ 12: తెలంగాణా గడ్డపై తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తేవడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషిచేయాలని టీ.టీడీపీ నూతన అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కోరారు. తెలంగాణాలోని వాడవాడలా తెలుగుదేశం జెండా ఎగరాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ లోని ఎన్టీఆర్ భవన్‌లో జ్ఞానేశ్వర్ శనివారం వివిధ స్థాయిల నేతలతో సమావేశమై పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంపై విస్తృతంగా సమీక్షించారు. తొలుత పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షులతో సమావేశమైన జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ... ప్రమాణస్వీకారోత్సవం నాడు వచ్చిన స్పందన స్ఫూర్తితో రెట్టించిన ఉత్సాహంతో కార్యకర్తలు, నాయకులు ప్రజల్లోకి వెళ్లాలని కోరారు. ప్రతి పార్లమెంటు నియోజకవర్గంలో 35వేల సభ్యత్వం లక్ష్యంగా పెట్టుకోవాలని, సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. గ్రామ, మండల, అసెంబ్లీ నియోజకవర్గ, పార్లమెంటు కమిటీల్లో ఖాళీలను వెంటనే భర్తీచేయాలని ఆదేశించారు. తెలంగాణాలోని ప్రతిపల్లెలో తనకు పరిచయం ఉందని, పార్టీ బలోపేతానికి శక్తివంచనలేకుండా కృషిచేస్తానని చెప్పారు. పార్టీలోకి కొత్తగా వచ్చేవారిని ప్రోత్సహించాలని, పాత,కొత్త నాయకులంతా కలిసికట్టుగా పార్టీ అభివృద్ధి కోసం కృషిచేయాలని కోరారు.

## ప్రజల్లో మమేకం కావాలి!

ప్రజాసమస్యలపై నిర్విరామంగా పోరాటాల్లో పాలుపంచుకొని రైతులు, యువత, కార్మికులు, మహిళల పక్షాన నిలబడాలని అన్నారు. తెలుగుదేశం హయాంలో చేసిన అభివృద్ధి కళ్లముందు కనబడుతోందని, పల్లె పల్లెలో టీడీపీ హయాంలో చేసిన పనులు ప్రచారం చేయాలని అన్నారు. కాసాని జ్ఞానేశ్వర్‌ను వివిధ పార్లమెంటు నియోజకవర్గాల అధ్యక్షులు పుష్పగుచ్ఛాలు, దుశ్శాలువలతో సత్కరించారు. ఈ సమావేశంలో పార్లమెంటు పార్టీ అధ్యక్షులు గుళ్లపల్లి ఆనంద్, కుందారపు కృష్ణమాచారి, గూడెం సుభాష్ యాదవ్, అలీ మస్కతీ, సైదీ గోపాల్‌రెడ్డి, బూరుపాటి వెంకటేశ్వర్లు, కొండపల్లి రాంచందర్‌రావు, కందికంటి అశోక్‌కుమార్ గౌడ్, జక్లీంయుల రమేష్, పి.రాములు, నెల్లూరు దుర్గాప్రసాద్, యూదా గౌడ్, సంజయ్, వి.శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అధికార ప్రతినిధులతో భేటీ

తెలుగుదేశం పార్టీ జాతీయ, రాష్ట్ర అధికార ప్రతినిధులతో జ్ఞానేశ్వర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వివిధ ప్రసారమాధ్యమాల్లో, సోషల్ మీడియా, యూ ట్యూబ్ చానళ్లలో తెలుగుదేశంపార్టీ వాణిని బలంగా వినిపించాలని అన్నారు. ప్రజాసమస్యలు, అధికార పార్టీ వైఫల్యాలు, పాలనా అంశాలలో నిర్లక్ష్యం వహించినవారిపై నిలదీయాలని, టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు గుర్తుచేయాలని అన్నారు. ఎన్టీఆర్, చంద్రబాబునాయుడు హయాంలో చేపట్టిన అభివృద్ధి, వాటి ఫలాలు ప్రస్తుతం రాష్ట్రప్రజానీకం అనుభవిస్తున్న తీరును పదేపదే ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ సమావేశంలో టీడీపీ జాతీయ అధికార ప్రతినిధులు నన్నూరి నర్సిరెడ్డి, తిరునగరి జ్యోత్స్న, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధులు నెల్లూరు దుర్గాప్రసాద్, బాలోతు ఇందిర, మొగ్గరం రామేశ్వరరావు, శ్రీనివాస నాయుడు, అల్లూరి రాజిరెడ్డి, ఎస్.వి.కృష్ణప్రసాద్, బాలసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులతో భేటీ

అనంతరం టీ.టీడీపీ రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులతో జ్ఞానేశ్వర్ భేటీ అయి పార్టీ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. లక్ష్యసాధనకు ఏవిధంగా కష్టపడాలో చంద్రబాబు నాయుడును చూసి నేర్చుకోవాలి, ఆయన స్ఫూర్తితో మనమంతా పనిచేయాలని అన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో రైతులు, కార్మికులు, మహిళలు, యువత, బడుగు, బలహీనవర్గాలను పూర్తిగా విస్మరించారు. ఈ పరిస్థితుల్లో బాధిత ప్రజలకు అండగా నిలవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే వెన్నెముక, నిరంతరం ప్రజలమధ్య ఉంటూ సమస్యలపై రాజీలేని పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నందమూరి సుహాసిని, కాట్రగడ్డ ప్రసూన, బండి పుల్లయ్య, సామ భూపాల్‌రెడ్డి, గట్టు ప్రసాద్‌బాబు, వాసిరెడ్డి రామనాథం, ప్రధాన కార్యదర్శులు గడ్డి పద్మావతి, ఏకె గంగాధర్ రావు, అజ్మీరా రాజునాయక్, గన్నోజు శ్రీనివాసాచారి, ప్రదీప్ చౌదరి, జీవీజీ నాయుడు, షేక్ ఆరిఫ్, తుళ్లూరి జీవన్ తదితరులు పాల్గొన్నారు.










# మధ్యప్రదేశ్‌లో ఎరువుల కోసం రైతుల ధర్నా

## ఎమ్మెల్యే గోడౌన్ షట్టర్ ఎత్తడంతో లూటీ చేసిన రైతులు



భోపాల్, నవంబరు 12: మధ్యప్రదేశ్‌లోని రత్లాం జిల్లా ఆలోట్ నియోజకవర్గం పరిధిలోని ఎరువుల పంపిణీ కేంద్రం వద్ద యూరియా కోసం గురువారం సాయంత్రం రైతులు ధర్నా చేశారు. విషయం తెలిసి అక్కడికి వచ్చిన స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే మనోజ్ చావ్లా, ఆ పార్టీ నేత యోగేంద్ర సింగ్ తదితరులు పంపిణీ కేంద్రం గోడౌన్ షట్టర్ తెరిచి రైతులకు సైగ చేయడంతో వారు ఎరువుల బస్తాలను లూటీ చేశారు.

యూరియా కోసం పంపిణీ కేంద్రం వద్ద రైతులు గంటల తరబడి నిరీక్షించారు. ఆన్‌లైన్‌లో సమస్య వల్ల పంపిణీ చేయలేకపోతున్నట్లు అధికారులు తెలిపారు. దీంతో రైతులు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎమ్మెల్యే మనోజ్ చావ్లా, ఇతర కాంగ్రెస్ నేతలు అక్కడకు వచ్చి ఎరువుల బస్తాలుతీసుకెళ్లమని చెప్పడమేగాక, గోడౌన్ షట్టర్ కూడా ఎమ్మెల్యే ఎత్తడంతో రైతులు లోపలకు దూసుకెళ్లి, అందినకాడికి యూరియా బస్తాలను తీసుకువెళ్లారు. ఈ సంఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌ అవుతోంది. దీంతో ఎమ్మెల్యే మనోజ్ చావ్లా, ఆపార్టీ నేత యోగేంద్ర సింగ్ తదితరులపై పోలీసులు కేసులు నమోదు చేశారు.

దీనిని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసనకు దిగారు. మాజీ మంత్రి జీతు పట్వారీ, కేంద్ర మాజీమంత్రి కాంతిలాల్ భూరియా, కాంగ్రెస్ ఎమ్మెల్యే కునాల్‌చౌదరి సహా కాంగ్రెస్ నేతలు నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు. కలెక్టర్ నరేంద్ర సూర్యవంశీతో వారు తీవ్ర వాగ్వాదానికి దిగారు. కాగా, తనపై తప్పుడు కేసునమోదు చేశారని ఎమ్మెల్యే ఆరోపించారు. ఇలాంటి వాటికి తాను భయపడబోనని, రైతుల కోసం పోరాడుతూనే ఉంటానని చెప్పారు. వీడియో ఆధారంగా ఇతర నిందితులను గుర్తించే పనిలో ఉన్నట్టు ఎస్పీ అభిషేక్ తివారీ చెప్పారు. జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదని జిల్లా కలెక్టర్ నరేంద్రకుమార్ సూర్యవంశీ స్పష్టం చేశారు. ఆఫ్‌లైన్ లోనూ ఎరువులను పంపిణీ చేస్తామని చెప్పారు.



# టిప్పు సుల్తాన్ విగ్రహం ఏర్పాటు చేస్తే కూల్చివేస్తాం

## శ్రీరామసేన జాతీయ అధ్యక్షుడు ప్రమోద్ ముతాలిక్‌ హెచ్చరిక

బెంగళూరు, నవంబరు 11: మైసూరులో వంద అడుగుల ఎత్తైన టిప్పు సుల్తాన్ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు కాంగ్రెస్ ఎమ్మెల్యే తన్వీర్ సేఠ్ చెప్పడంతో శ్రీరామసేన మండిపడింది. హిందువుల నరమేధానికి పాల్పడిన ద్రోహి టిప్పు సుల్తాన్ విగ్రహం ఏర్పాటు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని శ్రీరామసేన జాతీయ అధ్యక్షుడు ప్రమోద్ ముతాలిక్ హెచ్చరించారు. హుబ్బళ్లిలోని ఈద్గా మైదానంలో శుక్రవారం జరిగిన కనకదాస జయంతిలో ఆయన మాట్లాడారు. టిప్పు సుల్తాన్ కర్ణాటకకు ఒక కళంకం అన్నారు. టిప్పు సుల్తాన్ విగ్రహానికి బదులు సంత్ శిశునాళ షరీఫ్, మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్‌కలాం వంటి ముస్లిముల విగ్రహాలను ఏర్పాటు చేస్తే శ్రీరామసేన కూడా సహకరిస్తుందని చెప్పారు. హుబ్బళ్లి ఈద్గా మైదానంలో టిప్పు సుల్తాన్ జయంతి నిర్వహించినందున ఆ మైదానాన్ని గోమూత్రం తో శుద్ధిచేసి కనక జయంతి నిర్వహించినట్లు తెలిపారు.

# హిమాచల్‌ప్రదేశ్‌లో ముగిసిన పోలింగ్

## సాయంత్రం 5 గంటలకు 65.92 శాతం పోలింగ్



సిమ్లా, నవంబరు 12: హిమాచల్ ప్రదేశ్ శాసన సభ ఎన్నికల పోలింగ్ శనివారం సాయంత్రం ముగిసింది. సాయంత్రం 5 గంటల వరకు అందిన సమాచారం ప్రకారం 66 శాతం పోలింగ్ నమోదైంది. అప్పటికీ ఓటర్లు బారులుతీరి ఉన్నారు.పోలింగ్ శాతం ఇంకా పెరిగే అవకాశం ఉంది. లాహౌల్ అండ్ స్పితి జిల్లాలో మైనస్ 10 డిగ్రీల సెల్సియస్ ఉండే 15,256 అడుగుల ఎత్తులో ఉండే ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన తాషిగాంగ్ పోలింగ్ స్టేషన్‌లో 100శాతం పోలింగ్ నమోదైంది. పోలింగ్ ముగిసిన అనంతరం అధికారులు ఈవీఎంలు, వీవీప్యాట్లను సీజ్‌చేసి, వాటిని ధర్మశాల, సిమ్లా పోలింగ్ స్టేషన్లకు తరలించారు. అక్కడ వాటిని భద్రపరిచి పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటుచేశారు. ఉదయం పోలింగ్ ప్రారంభమైనప్పటి నుంచి యువకులు, వృద్ధులు పోటీపడి మరీ తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఓట్లను డిసెంబరు 8న ఈ లెక్కిస్తారు. అదేరోజు గుజరాత్‌లో పోలైన ఓట్లను కూడా లెక్కిస్తారు. హిమాచల్‌ప్రదేశ్‌లోని మొత్తం 68 శాసనసభ నియోజకవర్గాలకు ఒకే విడతలో పోలింగ్ నిర్వహించారు. అన్నిస్థానాల్లో మొత్తం 412 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. వారిలో 94మంది అభ్యర్థులకు నేర చరిత్ర ఉందని అధికారులు తెలిపారు. నేర చరిత్ర కలిగినవారిలో అత్యధిక మంది బీజేపీ అభ్యర్థులే ఉన్నారు. ఆ తర్వాత స్థానాల్లో కాంగ్రెస్, ఆప్, స్వతంత్ర అభ్యర్థులు ఉన్నట్లు అధికారులు చెప్పారు.




# హిజాబ్ వ్యతిరేక నిరసనలపై
# ఇరాన్ ప్రభుత్వం ఉక్కుపాదం
## 326కు చేరిన మృతుల సంఖ్య



పారిస్: ఇరాన్‌లో మహిళల కోసం రూపొందించిన కఠినమైన దుస్తుల నియమావళిని ఉల్లంఘించినందుకు ప్రభుత్వం అరెస్టులతో అణచివేత చర్యలకు పాల్పడిన నేపథ్యంలో సెప్టెంబర్ 16న అమినీ మరణంపై చెలరేగిన నిరసనలతో ఇస్లామిక్ రిపబ్లిక్ అతలాకుతలమైంది. కస్టడీలో మహ్సా అమినీ మరణించినప్పటి నుండి ఇరాన్ భద్రతాదళాలు దేశవ్యాప్త నిరసనలపై చేపట్టిన అణిచివేత చర్యల్లో కనీసం 326మంది మృతిచెందినట్లు ఇరాన్ మానవ హక్కుల సంఘం శనివారం ప్రకటించింది.

సెప్టెంబర్ 16 తర్వాత మహిళల దుస్తుల నిబంధనలపై ఆగ్రహావేశాలు పెల్లుబికాయి. 1979 విప్లవం నుండి ఇరాన్‌ను పాలించిన మతపెద్దల పాలనకు వ్యతిరేకంగా ఉద్యమం ఉధృతమైంది. దేశవ్యాప్తంగా కొనసాగుతున్న నిరసనల్లో 43 మంది పిల్లలు, 25 మంది మహిళలు సహా కనీసం 326మంది భద్రతా దళాలచే చంపబడ్డారని ఓస్లోకు చెందిన మానవ హక్కుల సంస్థ తన వెబ్‌సైట్‌లో తెలిపింది. హక్కుల సంఘం తన మునుపటి గణాంకాలను నవంబర్ 5న విడుదల చేసినప్పటి నుండి తాజాగా మరో 22 మృతిచెందినట్లు సూచించింది. ఇరాన్ ఆగ్నేయ సరిహద్దులో ఉన్న సిస్తాన్-బలూచిస్తాన్ ప్రావిన్స్‌లో కనీసం 123మంది మరణించారు. సెప్టెంబరు 30న సిస్తాన్-బలూచిస్తాన్ రాజధాని జహెదాన్‌లో శుక్రవారం ప్రార్థనల తర్వాత భద్రతా దళాలు నిరసనకారులపై కాల్పులు జరపడంతో వారిలో ఎక్కువ మంది చనిపోయారు. ఈ మారణకాండను మానవహక్కుల కార్యకర్తలు బ్లడీ ఫ్రైడేగా వారు అభివర్ణించారు. ప్రావిన్స్‌లోని ఓడరేవు నగరమైన చబహార్‌లో 15ఏళ్ల బాలికపై పోలీసు కమాండర్ కస్టడీలో అత్యాచారానికి పాల్పడ్డారని ఆరోపించిన కారణంగా నిరసనలు చెలరేగాయి, అమిని మరణంపై చెలరేగిన నిరసనల నుండి బలూచి స్ఫూర్తి పొందారని విశ్లేషకుల మనోగతంగా ఉంది. ఇది మొదట్లో మహిళల హక్కుల ఉద్యమంగా ప్రారంభమై... కాలక్రమేణా ఇతర మనోవేదనలపై కూడా విస్తరించింది.

ఐహెచ్ఆర్ డైరెక్టర్ మహమూద్ అమిరీ-మొగద్దమ్ మాట్లాడుతూ అణిచివేతను ఆపడానికి వీలైనంత త్వరగా చర్య తీసుకోవాలని అంతర్జాతీయ సమాజానికి పిలుపునిచ్చారు. ఐక్యరాజ్యసమితితో అంతర్జాతీయ దర్యాప్తు, జవాబుదారీ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడం వల్ల భవిష్యత్తులో నేరస్థులను జవాబుదారీగా ఉంచే ప్రక్రియను సులభతరం చేస్తుంది, ఇస్లామిక్ రిపబ్లిక్ యొక్క నిరంతర అణచివేత చర్యలను కూడా కట్టడి చేస్తుందని తెలిపారు. అమ్నెస్టీ ఇంటర్నేషనల్ కూడా హిజాబ్ వ్యతిరేక నిరసనలకు మద్దతునిచ్చింది. ఒక మిలియన్ కంటే ఎక్కువ మంది సంతకం చేసిన పిటిషన్ ద్వారా తమ మద్దతును తెలియజేసింది. మరణాల నివేదికలను ఇంకా దర్యాప్తు చేస్తున్నట్లు ఐహెచ్ఆర్ తెలిపింది. వాస్తవంలో చనిపోయిన వారి సంఖ్య ఇంకా ఎక్కువగా ఉంటుందని పేర్కొంది.

---

## కుటుంబపోషణ భారమై
# బిడ్డలను తెగనమ్ముకుంటున్న ఆఫ్ఘన్ మహిళలు



కాబూల్ : ఆఫ్ఘనిస్తాన్ లో నెలకొన్న తీవ్ర ఆర్థిక సంక్షోభంతో కుటుంబ పోషణ కోసం కొందరు మహిళలు తమ బిడ్డలను తెగనమ్ముకుంటున్న హృదయ విదారక దృశ్యాలు దర్శనమిస్తున్నాయి. ప్రావిన్స్‌లోని కొంతమంది స్థానికులు వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపర్చుకునేందుకు, ఆహారం, ఇతర అవసరాల కోసం బిడ్డలను అమ్మడానికి పెడుతున్నారు.

ఆఫ్ఘనిస్తాన్‌లోని బాల్ఖ్ ప్రావిన్స్‌లో ఒక కుటుంబం తీవ్ర పేదరికం కారణంగా తమ బిడ్డను విక్రయించడానికి ప్రయత్నించిందని టోలో వార్తాసంస్థ శనివారం తెలిపింది. అయితే ప్రావిన్స్‌లోని కొంత మంది స్థానికులు ఆ కుటుంబానికి సహాయం చేసి రెండేళ్ల చిన్నారి అమ్మకాన్ని నిలువరించారు.

మేము కొన్ని రోజుల క్రితం బిల్బాన్‌తో(?) సమావేశం నిర్వహించాం, ఎలా సహాయం చేయాలనే దానిపై మేము ఇతర సంస్థల సభ్యులకు అవగాహన కల్పిస్తామని బల్ఖ్ డిప్యూటీ గవర్నర్ నూరుల్ హాది అబు ఇద్రిస్ అన్నారు. తీవ్రమైన పేదరికం కారణంగా తన బిడ్డను విక్రయించడానికి ఆ కుటుంబం బలవంతంగా బిడ్డను విక్రయించాల్సి వచ్చిందని పిల్లల తల్లి చెప్పినట్టు వార్తాసంస్థ పేర్కొంది. మేము చాలా క్లిష్ట పరిస్థితిలో ఉన్నాము, నేను తినడానికి, ఇంధనం కోసం అవసరమైన సొమ్ము నా వద్ద లేదు, నేను చలికాలం కోసం ఎలాంటి ముందస్తు సన్నాహాలు చేసుకోలేను, నేను నా కుమార్తెను విక్రయించి శీతాకాలం కోసం కొన్ని వస్తువులను కొనుగోలు చేయాలని భావించానని నస్రీన్ చెప్పారు. చాలా దుర్భరమైన పరిస్థితుల్లో నివసిస్తున్న ప్రావిన్స్ నివాసితుల పరిస్థితి గురించి పిల్లల తల్లి అధికారులతో చెప్పి విలపించింది. స్థానిక ప్రభుత్వం లేదా మానవతావాద సంస్థలు ఏదానికైనా తనకు ఎలాంటి సహాయం అందించలేదని నస్రీన్ చెప్పారు. రెండు, మూడు సార్లు అధికారుల వద్దకు వెళ్లి సహాయం అందించినట్లయితే జాబితాలో తన పేరు పెట్టాలని వారిని వేడుకున్నాను. కానీ ఇప్పటివరకు నాకు ఎటువంటి మద్దతు లభించలేదని నస్రీన్ చెప్పారు. ఆఫ్ఘనిస్తాన్‌ను తాలిబాన్లు తమ ఆధీనంలోకి తీసుకున్నప్పటినుంచి దేశంలోని ప్రజలకు ఎటువంటి ప్రాథమిక సౌకర్యాలు లభించలేదని, తీవ్రమైన మానవతా సంక్షోభం ఉందని మానవహక్కుల సంఘాలు ఆరోపిస్తున్నాయి.

ఆఫ్ఘనిస్తాన్‌లో ఆర్థిక సంక్షోభం, పెరుగుతున్న నిరుద్యోగం గురించి కూడా ఆందోళన వ్యక్తం చేసింది. ఆఫ్ఘనిస్తాన్‌లో ఆహార అభద్రత పెరిగిన నేపథ్యంలో ఐక్యరాజ్యసమితి ఆహార, వ్యవసాయ సంస్థ 36 శాతం ఆఫ్ఘన్‌లకు సహాయం అందించింది.




పరిశ్రమలకు విద్యుత్ సుంకం బాదుడు

# రూ.2,600 కోట్లు

- పారిశ్రామిక, వాణిజ్య వినియోగదారుల నుంచి వసూలు
- నాలుగు నెలల్లో రూ.867 కోట్లు
- దక్షిణాది రాష్ట్రాలతో పోల్చితే ఏపీలోనే అధికం

(మిగతా 2లో)

| విద్యుత్ సుంకం పెంపుతో పడిన భారం (రూ.కోట్లలో) | | |
|---|---|---|
| నెల | 2021-22 | 2022-23 |
| ఏప్రిల్ | 25.55 | 80.07 |
| మే | 25.39 | 227.30 |
| జూన్ | 24.82 | 245.30 |
| జూలై | 23.81 | 249.31 |
| ఆగస్టు | 24.37 | 245.48 |


అల్లుడితో కలిసి
ఏ2 గెల్లుడు
ఢిల్లీ మద్యం కుంభకోణం..
అరబిందో శరత్ అరెస్ట్
అరబిందో ఫార్మా ఎండీ
శరత్ చంద్రారెడ్డి,
వినయ్‌బాబు అరెస్ట్
108
BASIC LIFE SUPPORT
AMBULANCE
AUROBINDO
జే-బ్రాండ్స్ తయారీ
అల్లుడి కంపెనీ
జే-బ్రాండ్స్‌తో ఆరోగ్యం
పాడైతే తీసుకెళ్ళే
108 అంబులెన్స్ అల్లుడి కంపెనీ
హాస్పిటల్‌లో ఇచ్చే
మందు తయారీ
అల్లుడి కంపెనీ


ఢిల్లీ మద్యం స్కాంలో
టిడిపి చెప్పిందే నిజమైంది..
అరబిందో ఫార్మా ఎండీ
శరత్ చంద్రారెడ్డి,
వినయ్‌బాబు అరెస్ట్
విజయసాయి రెడ్డి అల్లుడు,
అలాగే ఆంధ్రా క్రికెట్
అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా ఉన్న
శరత్ చంద్రారెడ్డిని
అరెస్ట్ చేసిన ఈడీ
ఇక ఏపిలో
వీళ్ళు చేసిన
అరాచకం
బయటపడాలి